జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
మంగళవారం | 29 | జులై | 2025 ◆ పేజీలు : 5

## షటిల్ ఆడుతూ గుండెపోటుతో తల్లాడ వాసి గుండ్ల రాకేష్ మృతి..

- హైదరాబాదులో ఘటన..
- తల్లాడలో విషాదఛాయలు..




**తల్లాడ, జులై 28 (ప్రజాజ్యోతి న్యూస్):** అప్పటివరకు ఎంతో హుషారుగా ఆట ఆడిన యువకుడు ఒక్కసారిగా కుప్పకూలి పోయాడు. తోటి స్నేహితులు గమనించే లోపే ప్రాణాలు కోల్పోయిన

మిగతా 2 లో...



# పర్యాటక హబ్‌గా ఉమ్మడి ఖమ్మం జిల్లా

టెంపుల్ టూరిజానికి సర్కార్ కసరత్తు

- టెంపుల్ టూరిజంకు కేరాఫ్ గా భద్రాద్రి
- పటిష్ట ప్రణాళికలతో అభివృద్ధికి చర్యలు
- 500 ఎకరాల విస్తీర్ణంలో ఏకో టూరిజం
- సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల, జూపల్లి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగానికి కేంద్ర బిందువుగా ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాను పర్యాటక హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రచించాలని, రాష్ట్రానికి పర్యాటకంలో తలమానికం గా నిలిపేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, హార్టికల్చర్, హ్యాండ్లూమ్ టెక్స్ టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమ వారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పర్యాటక, ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం కార్పొరేషన్ ఎం.డి.వల్లూరి




క్రాంతి, జనరల్ మేనేజర్ ఉపేందర్ రెడ్డిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో వివిధ చారిత్రక ప్రదేశాలను

మిగతా 2 లో...



## బీఎన్ఎస్ఎస్ యాక్ట్ లో ముందస్తు నోటీసులు లేకుండానే అరెస్ట్ చేయాలి

- గృహహింస, వరకట్న వేధింపులు, సైబర్ కేసుల్లో నేరస్తులపై తక్షణ చర్యలు ఉండాలి
- లోక్ సభ లో 377 నిబంధన కింద ప్రస్తావించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- న్యాయం ఆలస్యమైతే న్యాయం నిరాకరించబడటమే అని వ్యాఖ్య

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్ ) -2023 యాక్ట్ లో నిందితులకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే వెంటనే అరెస్టులు చేపట్టేలా సెక్షన్ 35(3)ని సవరించాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా సోమవారం 377 నిబంధన కింద ఈ అంశాన్ని ప్రస్తావించారు. ప్రస్తుతానికి సెక్షన్ 498A వంటి తీవ్రమైన నాన్-బెయిలబుల్

మిగతా 2 లో...

## రైతుల మనసు తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి.... ఎమ్మెల్యే రాగమయి.



- రైతుల్లో ఆనందంమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం... ఎమ్మెల్యే రాగమయి.

**సత్తుపల్లి జూలై28 (ప్రజా జ్యోతి ):** రైతు దేశానికి వెన్నుముకని పెద్దలు ఊరికనే అనలేదు, రైతులు బాగుంటేనే దేశం బాగుంటుంది,దేశం బాగుంటేనే రాష్ట్రాలు బాగుంటాయి భారతదేశం రైతు ఆధారిత దేశంగా కాబట్టి రైతులు సుఖంగా, సంతోషంగా,ఆనందంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అని

మిగతా 2 లో...

- రూ 13,058 కోట్ల నుంచిరూ 19,325 కోట్లకు సవరించిన అంచనాలకు ఆమోదం
- సీఎం రేవంత్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మంత్రి తుమ్మల
- ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ మరియు మంత్రివర్గానికి ధన్యవాదాలు
- గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం
- సవరించిన అంచనాలతో మూడు జిల్లాలు 11 నియోజక వర్గాలకు లబ్ధి
- సాగులోకి 3,29,000 ఎకరాల కొత్త ఆయకట్టు
- 3,45,000 ఎకరాల స్థిరీకరణ ఆయకట్టు
- ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల

### సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ సవరించిన అంచనాలకు
# సీఎం రేవంత్ గ్రీన్ సిగ్నల్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ సవరించిన అంచనాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అభ్యర్థనకు సోమవారం క్యాబినేట్ ఆమోదం తెలిపింది. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రూ.13,057 కోట్ల నుంచి రూ.19,325 కోట్ల వరకు అనుమతి అనుమతిస్తూ రేవంత్ రెడ్డి సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మరో మూడు జిల్లాలలో గోదావరి జలాలు పరుగులు పెట్టనున్నాయి.ప్రధాన పంట కాలువలు అన్ని ఆధునీకరణ,మరమ్మత్తులు చేపట్టను న్నారు. దీంతో ఆ ప్రాంతమంతా సస్యశ్యామలం కానుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా వరప్రదాయనిగా



మిగతా 2 లో...

## బీఎన్ఎస్ఎస్ యాక్ట్ లో ముందస్తు నోటీసులు లేకుండానే అరెస్ట్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

కేసులతో సహా 7 సంవత్సరాల వరకు శిక్షార్హమైన అన్ని కాగ్నిజబుల్ నేరాలలో పోలీసులు ముందస్తు అరెస్టు నోటీసు జారీ చేయాలని బీఎన్ఎస్ఎస్ యాక్ట్ నిర్దేశిస్తుందని తెలిపారు. బాధిత మహిళలు,పిల్లలకు అన్యాయం జరగనీయొద్దు. ఈ నిబంధన దుర్వినియోగాన్ని నిరోధించడానికి ఉద్దేశించినప్పటికీ, నిజమైన బాధితులకు, ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలకు అన్యాయం జరుగుతోందని ఎంపీ రఘురాం రెడ్డి పేర్కొన్నారు.నోటీసులతో సమయం ఇవ్వడం వల్ల నిందితులు..బాధితులను బెదిరించడానికి,సాక్ష్యాలను నాశనం చేయడానికి మరియు అరెస్టు నుండి తప్పించుకోవడానికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు.సెక్షన్ 173(3) కింద 14 రోజుల ప్రాథమిక విచారణ తర్వాత కూడా,తక్షణ చర్య తీసుకోబడదని గృహ హింస, వరకట్న వేధింపులు మరియు సైబర్ నేరాల బాధితులపై సకాలంలో చర్యలు తీసుకోవాలని తెలిపారు.గతంలో బిహార్ కు చెందిన అర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు సత్వర అరెస్టులపై హెచ్చరించిందని కానీ అన్ని సంఘటనల్లో నేరస్తులకు సమయం ఇవ్వడం సరికాదని చెప్పారు.సెక్షన్ 35(3) ను ఈ కింది విధంగా సవరించాలని ఎంపీ రఘురాం రెడ్డి కోరారు. మహిళలు, పిల్లలు మరియు ప్రజా భద్రతకు సంబంధించిన కేసులను మినహాయిం చండి. నిందితులను వెంటనే మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచడానికి పోలీసు లను అనుమతించండి. అటువంటి సందర్భాలలో ఫిర్యాదు వచ్చిన వెంటనే నోటీసును అందించడానికి, అరెస్టులకు అనుమతి ఇవ్వండి. న్యాయం ఆలస్యమయితే న్యాయం నిరాకరించ బడడమే. బాధితులను రక్షించడానికి మరియు చట్ట నియమాలను నిలబెట్టడానికి ఈ సవరణ చాలా ముఖ్యమైనది.

## షటిల్ ఆడుతూ గుండెపోటుతో తల్లాడ వాసి గుండ్ల రాకేష్ మృతి..



(మొదటి పేజీ తరువాయి...)

విషాదకర ఘటన చోటు చేసుకుంది. ఖమ్మం జిల్లా తల్లాడ పట్టణానికి చెందిన యువకుడు హైదరాబాదులో మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తల్లాడకు చెందిన గుండ్ల రాకేష్ (25) హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఎలక్ట్రానిక్ కార్ షోరూమ్ లో ఎంప్లాయ్ గా పని చేస్తున్నాడు. అతనికి రోజు షెటిల్ ఆడే అల వాటు ఉంది. ఈ క్రమంలోనే హైదరాబాదులోని నాగోల్ స్టేడియంలో షెటిల్ ఆడుతుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ఇది గమనించిన స్నేహి తులు దగ్గర్లో ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మరణించి నట్లు వైద్యులు నిర్ధారించారు.మృతుడు తల్లాడ మాజీ ఉపసర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు రెండవ కుమారుడు. ఒక్కసారిగా ఈ పిడుగు లాంటి వార్త తెలియడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. యువకుడు షటిల్ ఆడుతుండగా ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందటంతో తల్లాడలో విషాదశా యలు అలముకున్నాయి. రాకేష్ పార్థివదేహాన్ని సోమవారం సాయంత్రం తల్లాడకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పార్థివదేహాన్ని చూ సేందుకు స్నేహితులు, ప్రజలు భారీగా వచ్చారు.పార్థివ దేహాన్ని ఊరేగిస్తూ స్నేహితులు కంటతడి పెట్టారు. అనంతరం మృతదేహాన్ని ఖననం చేశారు.

## పర్యాటక హబ్ గా ఉమ్మడి ఖమ్మం జిల్లా

(మొదటి పేజీ తరువాయి...)

అభివృద్ధి పరిచి టూరిజం సెక్టార్ ను బలోపేతం చేయాలని, ఏకో, టెంపుల్ టూరిజంల అభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేయాలని మంత్రులు ఆదేశించారు. నేలకొండపల్లి వద్ద ఉన్న బౌద్ధ స్థూపం,పర్ణశాల,భద్రాచలం టెంపుల్ ప్రాంతాలలో విస్తృత అభివృద్ధికి ప్రణాళికలు రచించాలన్నారు. పర్యాటకులను విశేషంగా ఆకట్టుకునేలా అన్ని హంగులతో భక్తి భావం ఉట్టిపడేలా చర్యలు తీసుకోవాలన్నారు.కిన్నెరసాని ప్రాజెక్టు, కొత్తగూడెం వద్ద హరితహోటల్, తల్లాడ మండలంలో కనిగిరిహిల్స్, వైరా రిజర్వాయర్, వెలుగుమట్ల అర్బన్ పార్కును నూతన హంగులతో పచ్చదనం, ఆధునిక వసతులు కల్పించాలని సూచించారు. ఖమ్మం ఖిల్లా వద్ద రోప్ వే నగరానికి మణిహారంగా నిలవాలన్నారు. ఖమ్మం లో కొత్తగా ఒక హరిత హోటల్ లను త్వరితగతిన నిర్మించేందుకు ప్రతిపాదనలను, నిర్మాణానికి అనువైన ప్రదేశాన్ని గుర్తించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో టూరిజం డెవలప్ మెంట్ కు అనువైన వాతావరణం,ప్రదేశాలు,చారిత్రక కట్టడాలు, ఆలయాలు ఉన్నాయని, వాటిని ప్రజలకు అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఉందని మంత్రులు అభిప్రాయపడ్డారు.దేశంలో ప్రసిద్ధిగాంచిన భద్రాచలం రామాల యంను మరింత అభివృద్ధిపరిచి భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలన్నారు. తెలంగాణ పర్యాటక రంగానికి భద్రాద్రి రామలయం తలమానికంగా నిలిచేలా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. పర్యాటక రంగ అభివృద్ధికి టూరిజం డిపార్టుమెంట్,కార్పొరేషన్ లు కృషి చేయాలని మంత్రులు తెలిపారు. అందుకు కావాల్సిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గాని, ప్రైవేట్ భాగస్వామ్యంలో గాని వెంటనే మంజూరి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో టూరిజం డిపార్టుమెంట్ అధికారులు, జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లాలో టూరిజం అభివృద్ధి కోసం తగు కార్యాచరణను రూపొందించాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చే నెలలో ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారని, టూరిజం ప్రాజెక్టులకు సంబంధించిన ప్రదేశాలను సందర్శించే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి పర్యటించేలోగా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం పట్టణ సమీపంలో సుమారు 500 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న వెలుగుమట్ల అర్బన్ పార్క్ అటవీ ప్రాంతంలో ఏకో టూరిజంకు సంబంధించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఖమ్మం పట్టణంలో హరిత హోటల్ నిర్మాణానికి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు.కొత్తగూడెంలో ఉన్న హరితహోటల్ ని అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు,జూపల్లి కృష్ణారావు అధికారు లను ఆదేశించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను సందర్శించి, పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎండీ,టూరిజంను మంత్రులు ఆదేశించారు.

## సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ సవరించిన అంచనాలకు సీఎం రేవంత్ గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి...)

సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము నిలుస్తుందని,సవరించిన అంచనాలకు ఆమోదం తెలపాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. మంత్రి తుమ్మల అడిగిందే తడువుగా సీఎం రేవంత్ రెడ్డి సవరించిన అంచనాలకు ఆమోదం తెలిపి శరవేగంగా పనులు ప్రారంభించాలని సూచించారు.దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా గోదావరి జలాలతో సస్యశ్యామలం కానుంది.సీఎంకు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు రాష్ట్ర మంత్రివర్గానికి వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల శ్రేయస్సుకు రైతాంగ అభ్యున్నతికి, ప్రగతి కోసం కాంగ్రెస్ సర్కారు ప్రతినిత్యం పనిచేస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాను అడిగిన ప్రతి అంశాన్ని వెంటనే పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. రైతన్నల శ్రేయసుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ సవరించిన అంచనాలతో లక్షలాది ఎకరాల బీడు భూముల రూపు రేఖలు మారనున్నాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలు పరవళ్ళు తొక్కుతాయని ప్రతి ఎకరాకు సాగునీరు అందుతుందన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ తెలంగాణ చరిత్రలో అద్భుతాన్ని ఆవిష్కరిస్తుందన్నారు. పచ్చని పొలాలతో పరిడవిల్లే తెలంగాణకు సీతారామ సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. సీతారామ సవరించిన అంచనాలతో ప్రయోజనం ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో 11 నియోజకవర్గాలు 31 మండలాల్లో 3,29,000 ఎకరాల కొత్త ఆయకట్టు, 3,45,000 ఎకరాల స్థిరీకరణ ఆయకట్టు సాగుబడిలోనికి వస్తుంది. ప్రస్తుతం సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువ 104 కిలోమీటరు వరకు పూర్తి చేశారు. సీతారామ ప్రాజెక్టు పరిధిలోని అన్ని పంట కాలువలు ఆధునికరణ మరమ్మత్తులు చేపట్టనున్నారు. ప్రతి ఎకరాకు సాగునీరు, ఉమ్మడి జిల్లా కు త్రాగునీరు అందనుంది. పచ్చని పంట పొలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా పైర్లతో కళకళలాడనుంది.సత్తుపల్లి ట్రంకు (టన్నెల్),పాలేరు లింకు కాలువలో 60 కిలోమీటర్ల వరకు పూర్తి అయింది. మిగిలిన 125 కిలోమీటర్ల కాలువ పనులు పురోగతిలో ఉంది. ఇది ఏడాది కాలంలో పూర్తికానుంది.8 డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీ లు అన్నింటికీ టెండర్స్ పిలిచారు.దీనికి సంబంధించిన భూసేకరణ నిమిత్తము ఎల్ పి షెడ్యూల్స్ సంబందిత జిల్లా కలెక్టర్ ఖమ్మం ,కొత్తగూడెం పూర్తి చేయనున్నారు.దీనికి సంబంధించి గ్రామ సభలు, ఎంజాయ్మెంట్ సర్వే పురోగతి దశలో ఉంది.డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీ భూసేకరణ పనులు, ఆరు నెలలలోగా నోటిఫికేషన్ స్టేజ్ లోకి వస్తాయి.వెంటనే కాలువల పనులు మొదలు పెట్టి త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుంది. రెండు సంవత్సరముల కాలములో ఈ కాలువలు పూర్తి చేసేలా చర్యలు తీసుకొనున్నారు.ఈ సంవత్సరం జూన్ ఆఖరుకు రాబోయే ఖరీఫ్ సీజన్ లో 1,600 క్యూసెక్కులు నీరు విడుదల చేయడం జరుగుతుంది. దీని ద్వారా నాగార్జునసాగర్ ఆయకట్టు 1,21,000 ఎకరాలకు ఆయకట్టుకు , మరో 10,000 ఎకరాలు చిన్న నీటిపారుదల చెరువుల కు నీరు అందనుంది.ఈ ప్రాజెక్టుకు సవరించిన అంచనా మంజురు చేయడం వలన ప్యాకేజీ 9 లో యాతలకుంట టన్నెల్ పూర్తి చేసి సుమారు 120 చెరువులకు డిసెంబర్ నెలలోగా నీరు ఇవ్వటం నిమిత్తము ప్రణాళికలు చేసి పనులు జరుగుచున్నవి.ఈ ప్రాజెక్టుకు సవరించిన అంచనా మంజురు చేయడం వలన జూలూరుపాడు టన్నెల్ మొదలుపెట్టి త్వరగతిగా పూర్తి చేసి 2026 చివరి నాటికి పాలేరుకు నీటి సరఫరా చేయటం కొరకు ప్రణాళిక చేయడం జరిగింది.సీతారామ ప్రాజెక్టు సీతమ్మ సాగర్ ప్రాజెక్టులకు డిపిఆర్ (DPR) కు సంబంధించి సెంట్రల్ వాటర్ కమిషన్ (CWC) వారి నుండి సాంకేతిక సలహా కమిటీ అన్ని డిజైన్లకు అనుమతించింది.తద్వారా పూర్తి స్థాయిలో సాగునీటిని రైతాంగానికి అందించడం, పరిశ్రమలకు మరియు మిషన్ భగిరథ పథకము ద్వారా త్రాగు నీటిని అందించడం జరుగుతుంది.

## రైతుల మనసు తెలుసుకున్న సీఎం

(మొదటి పేజీ తరువాయి...)

సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సోమవారం ఎన్టీఆర్ కెనాల్ ద్వారా వేంసూర్ 59 చెరువులకు నీటిని వదిలినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకప్పుడు వేంసూర్ కరువు మండలం గా ఉండి రైతులు ఎంతో ఇబ్బంది పడేవారు అని, వారు ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో ఈ కాలువ ద్వారా 59 చెరువులను నింపడం వలన, ప్రతి ఒక్కరికి సాగునీరుకు ఇబ్బంది ఉండదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలలకే రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, సన్న ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇచ్చి రైతుల మనసు గెలుచుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని నిరూపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద,రైతులు ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి,గోళ్ళ మూడి మధు,మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్,చల్లారి వెంకటేశ్వరరావు, బేతిని శ్రీనివాసరావు, జల వనరుల శాఖ అధికారులు ,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## పేదోడి సొంతింటి కల నిజం చేస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి

- ఇందిరమ్మ ఇళ్ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్
- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు

**బోనకల్,జూలై 28,(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా, సూర తండాలో లబ్ధిదారురాలు గుగులోత్ పార్వతి కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి నిర్మాణ పనులకు సోమవారం భూమిపూజ జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, గ్రామ శాఖ అధ్యక్షులు తోటపల్లి స్వామి పార్టీ నాయకులు పాల్గొని భూమిపూజ నిర్వహించారు.పైడిపల్లి కిషోర్ కుమార్ లబ్ధిదారులు సకాలంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం తెలంగాణలోని నిరుపేదల సొంత ఇంటి కలను సాకారం చేస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తోందని తెలిపారు. సొంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు, స్థలం లేని నిరుపేదలకు స్థలంతో పాటు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం శరవేగంగా ప్రారంభించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి గుగులోతు వేణు, శివాలయం ఆలయ కమిటీ చైర్మన్ యార్లగడ్డ శ్రీనివాసరావు, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు భూక్యా బద్రునాయక్, మండల యూత్ అధ్యక్షులు జనప్రియ కుమార్, బోనకల్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు మరీదు శ్రీనివాసరావు, చిరునోముల గ్రామ శాఖ అధ్యక్షులు నరసయ్య శాస్త్రి, చిరునోముల మాజీ సర్పంచ్



రవి,సేవాదళ్ మండల అధ్యక్షులు సురేష్, వెంకటేశ్వర్లు,బిపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫాస్ట్ గవర్నర్ కాపా మురళీకృష్ణ జన్మదిన వేడుకలు

**తల్లాడ(వైరా), జూలై 28 (ప్రజా జ్యోతి):** వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేద పాఠశాలలో వేద పండితులు మంత్ర ఉచ్చారణతో ఆశీర్వదించారు. సందర్భంగా వైరాలోని బీసీ కాలనీలో రెండో వార్డులో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 45 మంది పిల్లలకు స్కూల్ బ్యాగులను మురళీకృష్ణ అందించారు. మురళి కృష్ణ మాట్లాడుతూ సమాజ సేవలోనే సంతృప్తి ఆత్మసంతృప్తి కలుగుతుందని తద్వారా నిరుపేదల ఆదుకునే భాగ్యం కూడా కలుగుతుందని అన్నారు.అనంతరం జిల్లా కమిటీ సభ్యులు నూకల శ్రీనివాసరావు వాణిశ్రీ దంపతులు పుట్టినరోజు పురస్కరించుకొని పట్టు వస్త్రాల అందించి మురళీకృష్ణకు



పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి సాలువాతో ఘనంగా సన్మానించారు. లయన్స్ కంటి హాస్పిటల్ లో 25 మందికి ఉచిత కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి టిఫిన్లు బ్రెడ్స్ అందించారు కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు డిస్టిక్ విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ ఎల్ సి ఎఫ్ ఐ కోఆర్డినేటర్స్ చింతలపూడి వెంకటేశ్వరరావు తోటకూర శ్రీకాంత్ క్లబ్బు మహిళా కోఆర్డినేట్ మాదినేని సునీత జిల్లా మహిళా సెలబ్రేషన్ కోఆర్డినేటర్ ఉంద్రు వరలక్ష్మి గ్రేట్ విజన్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ జాల మహాలక్ష్మి లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు జాల పుల్లారావు సెక్రెటరీ చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారులు ఉయ్యూరు రామకృష్ణ గద్దె నీరజ గాట్ సభ్యులు కన్యదారి అనుమాయమ్మ





లయన్స్ సభ్యులు నూకల ప్రసాద్ రావు కొల్లా రాంబాబు ఏపూరి రాజారావు పాల్గొన్నారు.

## భూభారతి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం

- తల్లాడ తహశీసిల్దార్ సురేష్ కుమార్..



**తల్లాడ, జులై 28 (ప్రజా జ్యోతి ):** తల్లాడ తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు హాజరయ్యారు. మండలంలో ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజావాణిలో భూభారతికి సంబంధించిన వినతి పత్రాలు అధికంగా వచ్చినట్లు తెలిపారు. భూభారతి సమస్యలను దశలవారీగా పరిష్కరించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన సెక్రటరీ వెంకటేశ్వరరావు




**తల్లాడ, జులై 28 (ప్రజాజ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారు గూడెం గ్రామంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సోమవారం గ్రామ కార్యదర్శి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు వీధి వీధిని శుభ్రం చేశారు. అసలే సీజనల్ కాలం కావడంతో ప్రజలు రోగాల బారిన పడకుండా పారిశుద్ధ్యన్ని మెరుగుపరుస్తున్నారు. మురికి నీరును తొలగించడంతోపాటు బ్లీచింగ్ చల్లటం, దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేస్తున్నారు. గ్రామ సెక్రటరీ దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉన్నందునా ముందస్తుగా పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బొగ్గవరపు పద్మావతికి టీడీపీ నాయకుల ఘన నివాళి

- నివాళులర్పించిన పార్లమెంటరీ అధ్యక్షులు డా వాసిరెడ్డి రామనాధం
- నేత్ర నిది కి నేత్రాలు దానం చేసిన కుటుంబ సభ్యులు



**బోనకల్,జూలై 28,(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు,గ్రామీణ వైద్యులు బొగ్గవరపు రామచంద్రయ్య సతీమణి సీనియర్ మహిళా కార్యకర్త బొగ్గవరపు పద్మావతి (65) సోమవారం మృతి చెందారు. తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటరీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆమె పార్దివ దేహానికి పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు.తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి పార్టీలోనే కొనసాగుతూ, అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేశారని కొనియాడారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఖమ్మం నేత్రనిదికి వారి నెత్రాలు దానం చేశారు.నివాళులర్పించిన వారిలో తెదేపా నాయకులు రావుట్ల సత్యనారాయణ,మైనేని రవికుమార్,మండేపూడి మోహనరావు,మండేపూడి గోర్కే, ఏసుపోగు నాగేశ్వరరావు,కరివేద పిచ్చయ్య, గ్రామంలోని కాంగ్రెస్,సీపీఐం, టీఆరెస్ నాయకులు తమ సంతాప సానుభూతి తెలిపారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని చిన్నారికి గాయాలు



**బోనకల్,జూలై 28,(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని జానకిపురం గ్రామానికి చెందిన మిట్టపల్లి ప్రజ్ఞా మనోరిట (13) బోనకల్ మండల కేంద్రంలో ప్రవేట్ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతుంది,స్కూల్ నుంచి సాయంత్రం ఇంటికి వెళుతున్న తరుణంలో జానకిపురం స్కూల్ బస్ దిగి రోడ్డు దాటుతుండగా బోనకల్ క్రాస్ రోడ్ వైపు నుంచి వేగంగా వెళుతున్న బైక్ ఢీకొని విద్యార్థికి తీవ్ర గాయాల య్యాయి, స్థానికుల సమాచారం అందించడంతో 108 సిబ్బంది కోట భానుసహన్ మిడిదొడ్డి మిధున చక్రవర్తి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యసేవ నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## భట్టి విక్రమార్క చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**బోనకల్,జూలై 28,(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామానికీ చెందిన చట్టు మాధవి అనారోగ్య సమస్యతో బాధపడుతూ ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స తీసుకున్న తర్వాత సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవడంతో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక శాఖమంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతో మంజూరైన 60వేల రూపాయలు విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పిట్టల నాగేశ్వరరావు,ఉసికల రమేష్,గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉసికల సురేష్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్టల దుర్గారావు,దేగల వేలాద్రి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జేవి రత్నం స్వయంగా లబ్ధిదారుని ఇంటికి వెళ్లి అందజేశారు. సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని,మేలు చేసిన ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్కను, ప్రజా ప్రభుత్వాన్ని మర్చిపోరాదని లబ్ధిదారు లకు వారు సూచించారు.

## మోరంపూడి కుటుంబానికి ఎమ్మెల్యే రాగమయి పరామర్శ



**సత్తుపల్లి జూలై28(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని సిద్ధారం గ్రామానికి చెందిన మోరంపూడి శేషమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందినారు. సోమవారం ఆమె దిశదినకర్మ కావడంతో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి స్వగృహానికి వెళ్లి, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసు కొని కుటుంబ సభ్యులకు సంతాపం,సానుభూతి వ్యక్తం చేశారు. సానుభూతి వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,గాదె చెన్నారావు చల్లగుండ్ల నరసింహారావు,చల్లగుండ్ల కృష్ణయ్య,కమల్ పాషా, మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు,గొల్లమూడి మధు, కొప్పుల నరేందర్ రెడ్డి, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,సిద్ధారం నాయకులు, అభిమానులు ఉన్నారు.

## పలు కుటుంబాలకు ఎమ్మెల్యే రాగమయి పరామర్శ



**సత్తుపల్లి జూలై28(ప్రజా జ్యోతి):** పట్టణంలోని గుడిపాడు రోడ్డుకు చెందిన దూదిపాల రాంబాబు ఇటీవల గుండెకు సంబంధించిన చికిత్స చేపించుకున్నారు. సోమవారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించి, పరిశీలించారు. జాగ్రత్తగా మందులు వాడాలని, ఆరోగ్యంపై పలు సూచనలు, సలహాలు అందజేశారు. అదేవిధంగా జలగం నగర్ లో గల సింగపోగు వెంకటేశ్వర్లు వారి సతీమణి వీరకుమారి అనారోగ్యంతో ఉండగా వారి ఇంటికి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించినారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ, మండల అధ్యక్షులు శివ వేణు,గాదె చెన్నా రావు,తోట సుజలరాణి,చల్లగుండ్ల నరసింహారావు,కమల్ పాషా, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## హాయ్ స్పందన రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి జూలై28(ప్రజా జ్యోతి):**పట్టణంలోని ఆర్టీసీ బస్సు డిపో ఇన్ గేట్ ఎదురుగా ఉన్న హాయ్ స్పందన నూతన రెస్టారెంట్ ను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ రాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వ్యాపార వృద్ధిలో ఉన్నత స్థాయికి ఎదగాలని, కస్టమర్లకు నాణ్యమైన, మంచి ఆహారాన్ని అందించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్, చల్ల గుండ్ల నరసింహారావు,గాదె చెన్నారావు,కమల్ పాషా,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు,కొప్పుల నరేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు,అభిమానులు ఉన్నారు.

## ముదిగొండ భూ పోరాట అమరవీరుల వారసత్వాన్ని కొనసాగిస్తాం: జాజిరి శ్రీనివాస్

- పేదలకు భూమి దక్కే వరకు పోరాడుతాం



**సత్తుపల్లి జూలై28(ప్రజా జ్యోతి ):** ముదిగొండ భూ పోరాటా అమరవీరుల వారసత్వంతో భవిష్యత్తు భూ పోరాటాలకు సిద్ధమవుతామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ తెలియజేశారు. కాకర్లపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ముదిగొండ భూపొరాట అమరవీరుల 18వ వర్ధంతి కార్యక్రమం సోమవారం సత్తుపల్లి మండల కమిటీ సభ్యులు వేపులపాటి కుమార స్వామి అధ్యక్షతన జరిగింది. ముందుగా అమరవీరుల స్థూపానికి జాజిరి శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దాష్టికానికి ఏడుగురు అమరవీరులు రక్తతర్పణం చేశారని అన్నారు. పేదలకు ఇంటి జాగాలు ఇవ్వాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఆందోళన కారులపై సాధారణ ప్రజలపై ఆనాటి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించి కాల్పులు జరిపిందని దుయ్యబెట్టారు. పాలకులు ఎవరైనా భూ పంపిణీ ఎజెండా విషయంలో పేదలను మోసం చేస్తూనే ఉన్నారని భూ పంపిణీ చేయాలని పోరాడిన వారిపై ఉక్కుపాదం మోపుతున్నారని ఆయన విమర్శించారు. ముదిగొండ భూ పోరాటంలో ఏడుగురు అమరవీరులను పొట్టన పెట్టుకున్నప్పటికీ భూ ఎజెండా అనేది లేకుండా చేయలేకపోయారని ఆయన అన్నారు. పేదోడికి ఆత్మ గౌరవాన్ని ఇచ్చే భూమి కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడతాడని ముదిగొండ భూ పోరాట అమరవీరుల పోరాట స్ఫూర్తి స్పష్టం చేసిందని ఆయన అన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేస్తుందని లబ్ధిదారులకు ఇల్లు ఇస్తున్నాము అని ప్రకటనలకే పరిమితం అవుతున్నారు తప్ప పూర్తిస్థాయి ఇండ్ల పంపిణీలో వైఫల్యం చెందారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ భూములలో పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా ఇంటి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ముదిగొండ భూ పోరాట అమరవీరుల వారసత్వానికి కొనసాగింపుగా భూ పోరాటాలు కొనసాగిస్తామని, పేదలకు భూములు దక్కే వరకు పోరాడుతామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు అయినంపూడి సనందరావు, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి బండి వేలాద్రి, పార్టీ కమిటీ సభ్యులు కేలోతు బిక్షం, ఖాన్ అహమ్మద్, ఆంగోతి చిట్టెమ్మ, సత్యవతి, పుష్పావతి, రఫీ, అఫ్జల్, బెజవాడ లక్ష్మీనారాయణ, షేక్ సమీనా, చంటి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీఓపై దౌర్జన్యానికి పాల్పడిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి

- గ్రామంలో నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేయాలి
- గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా అధికారులు చొరవ తీసుకోవాలి
- లక్ష్మీపురం సొసైటీ అధ్యక్షులు మాదినేని వీరభద్రరావు



**బోనకల్, జూలై 28,(ప్రజాజ్యోతి):** రైతు వేదిక నుంచి వర్షపు బయటకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని, గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించాలని, విధులలో ఉన్న ఎంపీఓ పై దౌర్జన్యానికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డికి సోమవారం ప్రజావాణిలో గోవిందాపురం ఎల్ గ్రామ ప్రజలు ఫిర్యా దు చేశారు. మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన లక్ష్మీపురం సొసైటీ అధ్యక్షులు మాదినేని వీరభద్రరావు, లక్ష్మీపురం మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత, గోవిందాపురం ఎల్ మాజీ ఉపసర్పంచ్ కారంగుల చంద్రయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు అందజేయాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.ఇటీవల కురిసిన వర్షాల వలన గోవిందాపురం ఎల్ గ్రామంలో రైతు వేదిక పూర్తిగా వర్షపు నీటిలో మునిగిపోయిందన్నారు. ఈ విషయంపై తాము మండల అధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. దీంతో మధిర సీఐ దొంగరి మధు, ఎస్ఐ పొదిలి వెంకన్న, మండల తహసిల్దార్ మద్దెల రమాదేవి, ఎంపీడీవో రురావత్ రమాదేవి, ఎంపీ ఓ వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి ఆ వర్షపు నీటిని తొలగించడానికి వచ్చారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారులు వాస్తవ పరిస్థితులను పరిశీలించి గోవిందాపురం ఎల్ గ్రామ పుట్టుక నుంచి రైతు వేదిక నిర్మించిన స్థలం పూర్తిగా లోతట్టు ప్రాంతంలో ఉంటుందని,ఆ లోతట్టు ప్రాంతం నుంచే వర్షపు నీరు,వరద నీరు ప్రస్తుతం ఉన్న రైతు వేదిక వెనుక నుంచి పల్లపు ప్రదేశానికి పోతుంటాయని గ్రామస్తులు అధికారులకు వివరించినట్లు తెలిపారు. దీంతో అధికారులు కూడా రైతు వేదిక వెనుక వైపు నుంచి వర్షపు నీరు పోయే విధంగా చర్యలు తీసుకుంటుండగా మాజీ సర్పంచ్ ఉమ్మనేని బాబు అతని కుమారుడు ఉమ్మనేని రమేష్, పొన్నం నాగేశ్వరరావు అక్కడకు వచ్చి అధికారులపై వీరంగం సృష్టించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. వర్షపు నీరు పూర్వం నుంచి ఎలా వెళ్తున్నాయో అలాగే వెళ్లే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటుండగా ఉమ్మనేని బాబు, ఉమ్మనేని రమేష్ లు ఎంపీఓ వ్యాకరణము వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి పై అరేయ్ నా కొడక అంటూ నీ సంగతి చూస్తా, నిన్ను ఇక్కడ నుంచి బదిలీ చేయిస్తా అంటూ దౌర్జన్యానికి దిగారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. గోవిందాపురం ఎల్ హత్య కేసులో నిందితులుగా ఉన్న వీరు ఎంపీఓపై దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఆర్అండ్బి ప్రధాన రహదారిని పగలగొట్టి ఆ వర్షపు నీటిని బయటకు పంపించాలని బెదిరించారని, ఆ విధంగా చేయటం వలన పంట పొలాలు, బీసీ కాలనీ మునిగిపోతుందని ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ప్రధానంగా రైతు వేదిక ఉన్న స్థలం పక్కన అక్రమంగా కట్టడాలు కట్టడం, లోతట్టు ప్రాంతంలో రైతు వేదికను నిర్మించవద్దని ఆనాడు గ్రామస్తులందరూ పట్టుబట్టిన వినకొండ వారే ఈ రైతు వేదికను లోతట్టు ప్రాంతంలో నిర్మించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. మరల వారే రైతు వేదిక వర్షపు నీటిలో మునిగిందని గగ్గోలు పెడుతున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. పూర్వం నుంచి వర్షపునీరు ఎలా పోతున్నాయో ఆ విధంగా పోయే విధంగా, అక్రమ కట్టడ నిర్మాణాలను తొలగించాలని, మండల అధికారిపై దౌర్జన్యానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, గ్రామంలో శాంతి భద్రతలు కాపాడాలని, అర్హులైన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆ ఫిర్యాదుల పేర్కొన్నట్లు తెలిపారు. దీంతో అడిషనల్ కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డి స్పందిస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని ఎంపీఓ, తహసిల్దార్ లకు ఆదేశాలు జారీ చేసినట్టు వారు తెలిపారు.

## ఖాదర్ బాబా కుటుంబానికి తుమ్మల యుగంధర్ పరామర్శ



**సత్తుపల్లి జూలై28(ప్రజా జ్యోతి):**టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు, ఓ పత్రిక సీనియర్ జర్నలిస్ట్ షేక్ ఖాదర్ బాబా మాతృమూర్తి వలియాన్ బి(97) ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగందర్ సోమవారం పట్టణంలోని రాజీవ్ నగర్ లో గల ఖాదర్ బాబా నివాసానికి చేరుకునీ, వలియాన్ బీ చిత్రపటానికి పూలమాల వేసి,ఘన నివాళ్ళలర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, ప్రైవేట్ విద్యాసంస్థల జిల్లా నాయకులు నాయుడు వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు, కందుల గురవయ్య, ప్రింట్ మీడియా డివిజన్ ప్రెసిడెంట్ నిమ్మగడ్డ శ్రీకాంత్, లింగగిరి రామకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పింగుల సామ్యూల్, షరీఫ్, దేవగిరి అక్కిరెడ్డి, చింతల వెంకటరెడ్డి, ఆంగోతు రామారావు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు రియాజుద్దీన్, ఉద్యోగ సంఘం నాయకులు షాకీర్, ముస్లిం మైనారిటీ నాయకులు అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ గాఅజయ్ యాదవ్ బాధ్యతలు స్వీకరణ



**సత్తుపల్లి ఆర్ సి. జూలై28(ప్రజా జ్యోతి) :**కల్లూరు రెవెన్యూ డివిజన్ సబ్ కలె క్టర్ గా అజయ్ యాదవ్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఆర్డీవో గా కొనసాగిన ఎల్ రాజేందర్ గౌడ్ నుండి ఆయన బాధ్యతలు స్వీకరిం చారు.2023 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన అజయ్ యాదవ్ కరీంనగర్ అసిస్టెంట్ కలెక్టర్ గా పనిచేసిన అనంతరం సబ్ కలెక్టర్ గా కల్లూరు డివిజన్ కు నియమితులైనారు. ఐఐటి ఢిల్లీలో చదివిన అజయ్ యాదవ్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ఇటావా జిల్లాకు చెందిన వారు,కల్లూరు సబ్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అ నంతరం విలేకరులతో మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో ఉన్న సమ స్యలు వాటి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజల కు, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందించేందుకు , అంకితభా వంతో పనిచే యటం జరుగుతుందన్నారు. అంతకు ముందు కల్లూరుకు చేరు కున్న సబ్ కలె క్టర్ అజయ్ యాదవ్ ఆర్డిఓ రాజేందర్ గౌడ్ పుష్పగుచ్ఛం అందించి ఆహ్వా నించారు. కార్యాలయ సిబ్బంది సబ్ కలెక్టర్కు శుభాకాంక్షలు తెలిపారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరికలు



**బోనకల్,జూలై 28, (ప్రజాజ్యోతి):** మండల పరిధి లోని గోవిందాపురం(ఏ) గ్రామ బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లోకి మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో రాయన్నపేట గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో సుమారు 20 కుటుంబాలు చేరటం జరిగింది. నూతనంగా పార్టీలో చేరిన వారికి నందిని విక్రమార్క కాంగ్రెస్ పార్టీ పండుగ కప్పు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు,వచ్చే స్థానిక ఎన్నికల్లో అంతా కలిసికట్టుగా పనిచేస్తూ మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు భాగం పాపారావు,మండల కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు, మహిళా నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# నాణ్యమైన గేదెల సేకరణ జరగాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- గేదెల సేకరణలో వేగం పెంచాలి
- ఇందిరా మహిళా డెయిరీ పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఇందిరా మహిళా డెయిరీ లో భాగంగా లబ్ధిదారులకు అందించను న్న గేదెల నాణ్యతతో ఎటువంటి రాజీ లేదని, ఖచ్చితంగా నాణ్యమైన జాతీ, పాల దిగుబడి ఇచ్చే గేదెల సేకరణ జరగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్ట ర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఇందిరా మహిళా డెయిరీ గేదెల సేకరణ పై అధి కారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించా రు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఇం దిరా డెయిరీ ఏర్పాటు,విజయవంత నిర్వహణకు పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. నాణ్యమైన గేదెల సేకరణ కు పొరుగు రాష్ట్రం సంతలను అధికారులు సంద ర్శించి గేదెల లభ్యతను పరిశీలించి వచ్చినట్లు తెలిపారు. మొదటి విడత లో 250 గేదెల సేకరణ వెంటనే చేప ట్టాలన్నారు.తుని,ఆలమూరు,తణుకు ఉండి,కంకిపాడు లో గేదెల సేకర ణకుగాను బృందాలను పంపాల న్నారు. ఒక్కో బృందంలో 25 మంది లబ్ధిదారులు,4 గురు అధికారులు ఉ న్నట్లు ఆయన అన్నారు.ఈ సమీక్ష లో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పశు సంవర్ధక అధికారి డా.పురందర్, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జి ల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, వ్యవసాయ శాఖ ఏడి విజయచందర్, ఎఫ్డివో లు మంజుల, వెంకన్న, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్వేష్ రెడ్డి 2వర్ధంతి సందర్భంగా స్కూల్ పిల్లలకు అన్నదానం

- తనయుని ఆత్మశాంతి కోసం తల్లిదండ్రుల తాపత్రయం



**సత్తుపల్లి ఆర్. సి.జూలై 28(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని పేరువంచ గ్రామంలో నూతనంగా ఎన్నుకోబడిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కీసర రవీందర్ రెడ్డి సతీమణి రజిని దంపతుల ముద్దుల కుమారుడు సాయి అన్వేష్ రెడ్డి 2వ వర్ధంతి సందర్భంగా పేరువంచ హై స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకి, ఆశ వర్కర్స్ కి, మరియు కొంతమంది గ్రామ ప్రజలకి బంధువులకి వారి కుమా రుడిని స్మరించుకుంటూ వారి ఆత్మకు శాంతి జరగాలని, సమాజం నాకు ఏమి ఇచ్చింది కాదు,నేను సమాజానికి ఏమి ఇచ్చాను అనే దృడమైన సంకల్పం తో స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి ,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ని ఆదర్శంగా తీసుకుంటు అన్నదాన కార్యక్రమం చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమం లో కీసర మోహన్ రెడ్డి, కీసర మధు సుధన్ రెడ్డి, కీసర శ్రీనివాస్ రెడ్డి, పరిమి భరత్, జీవన్ రెడ్డి,వణుకురు ప్రభాకర్ రెడ్డి, బుజ్జి రెడ్డి, కృష్ణరెడ్డి, లక్ష్మరెడ్డి,పాశం శ్రీను,కోట బన్నీ, కొండపల్లి మురళి, ఉబ్బన అశోక్, సన్నీ, దొడ్డి యేసు రెడ్డి, ఆవుల రవితేజ, మెంతుల యతీష్,వేంకట చారీ, భద్రం,గుబ్బ మురళి మరియు స్కూల్ , ప్రధాన ఉపా ద్యాయులు మరియు మహిళలు పాల్గొన్నారు .

## ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో జరిగే ధర్నాను విజయవంతం చేయండి



**బోనకల్,జూలై 28,(ప్రజాజ్యోతి):** ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో యుఎస్ పిసి ఆద్వర్యంలో జరిగే ధర్నా ను విజయవంతం చేయాలని కోరుతూ యుయస్పిసి బోనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ దశలవారి ఆందోళన కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 1న ఖమ్మం జిల్లా కలెక్టర్ ఎదుట జరిగే ధర్నా కార్యక్రమంలో అత్యధిక మంది ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఉపా ధ్యాయ లోకానికి పిలుపునిచ్చారు.రాష్ట ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన హామీల ను నెరవేర్చాలని కోరారు. 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని, అన్ని రకాల పెండింగు బిల్లులు విడుదల చేయాలని, జీవో నెంబర్ 25న సవరించాలని, సిపిఎస్ విధానం రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ మార్చాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైమ్స్ తో ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు యన్. గోపీ చంద్ టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు చిన్న రంగారా వు, కోశాధికారి జల్లా .కోటయ్య, జిల్లా నాయకులు సధా బాబు, మండల ఉపా ధ్యక్షులు పి. గో పాలరావు, మండల నాయకులు పి .నర్సింహరావు, యు.రామా రావు, ఎన్ వెంకటేశ్వర్లు, రేఖం. శ్రీను,సీనియర్ నాయకులు కే లక్ష్మణరావు, టి పి టి ఎఫ్ నాయకులు యాకూబ్ పాషా, యు. గంగాభవాని, నరేంద్ర సింహ,యం. లవ కుశ , బానోత్ .రమేష్, అనిత, కవిత, నసీమా, రామ కృష్ణమ్మ, శశికళ, రాజ వేణు, శ్రీనివాసరావు, మౌనిక , రజిత శ్రీ , కీర్తి,ఉప శ్రీ, సునీత, పాల్గొన్నారు.

## సహజ సిద్ధమైన ఆరోగ్య పదార్థాల ఉత్పత్తులకు ఉత్తమ కేంద్రం ఎస్. వి ఆగ్రో ప్రొడక్ట్స



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** స్థానిక వీడి యోస్ కాలనీ సేంద్రియ రైతు మా ర్కెట్ యందు ప్రజలకు అవసరమైన సహజ సిద్ధంగా తయారు చేసిన చెక్క గా నుగ నూనె దంపుడు పసుపు, పసుపు కొమ్ములతో తయా రు చేసిన కుంకుమ, దంపుడు కారం ఎటు వంటి ఎరువులు వాడని పల్లీలు, జొన్నల ఇడ్లీ రవ్వ, గోధు మ రవ్వ, వేయించిన కందిపప్పు, రాగులు, మొక్కజొన్నలు, గానుగ నూనెతో చేసిన అన్ని రకాల పచ్చళ్ళు, కాశ్మీరీ మిర్చి, హిమాలయన్ ఉప్పు, బెల్లం పొడి వంటి అనేక రకాల ఆగ్రో ఉత్పత్తులు ఆరోగ్యానికి ఉపయోగకరమైనవిగా ప్రజ లకు అందుబాటులో ఉంచారు. తాళ్లూరి తపస్వి మాట్లా డుతూ తమ స్టాల్ యందు ఎటువంటి లాభాపేక్ష లేకుండా గృహోపకరణాల ఉత్పత్తులును సరస మైన ధరలలో ప్రజల ఆరోగ్యానికి ఉపయోగపడేలా అందించడం సంతోషంగా ఉందని ప్రజలు సందర్శించి వాడటం వలన వారి ఆరోగ్యం అన్ని విధాలా బాగుంటుందని తెలిపారు.

## జ్వరాల సర్వే, డ్రై డే కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని ఆరోగ్య సంరక్షణ చర్యల భాగంగా, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ మెప్మా (TMC)లతో కలిసి యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జ్వరాల సర్వే, డ్రై డే ఆక్టివిటీస్ వంటి డైలీ హెల్త్ యాక్టివిటీస్ గురించి చర్చించారు.ప్రతి రోజు జ్వరాల సర్వే నిర్వహణ ద్వారా టైఫాయిడ్,డెంగ్యూ,మలేరి యా వంటి జ్వరాలకు శీఘ్రంగా గుర్తించి చికిత్స అందించగలగాలని సూచించా రు. అలాగే ప్రతి రోజు "డ్రై డే" పాటించడం ద్వారా దోమల పెంపు నివారించి జ్వర వ్యాధుల నివారణ చేయాలనే లక్ష్యంతో కార్యాచరణ చేపట్టాలని సూచించారు. అధికారులు తమ తమ విభాగాల్లో ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, పౌరులలో ఆరోగ్యవిధానాలపై అవగాహన పెంచేలా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు.

## గోపిశెట్టిని పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**తల్లాడ, జులై 28 (ప్రజా జ్యోతి న్యూస్) :** ఇటీవల గుండె బైపాస్ సర్జరీ చేయిం చుకున్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుం బ సభ్యులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, శీలం కోటారెడ్డి, ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్. యాకూబ్ పాషా ఉ న్నారు.

## పోడుపై హక్కు కల్పించి కేసులు ఎత్తివేయాలి

- గ్రీవెన్స్ లో ప్రజాసంఘాల వినతి




**కారేపల్లి, జూలై 28,ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం మాణిక్యారం, ఎర్రబోడు ఊటవాగు ప్లాంటేషన్ పోడుదారులకు హక్కులు కల్పించటంతో పాటు వారిపై ఫారెస్టు అధికారులు పెట్టిన కేసులు ఎత్తివేయాలని గ్రీవెన్స్‌లో అధికారులను కోరారు. సోమవారం సింగరేణి మండల కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌డే వ్యవసాయకార్మిక సంఘం, గిరిజన సంఘం ఆధ్వర్యంలో పోడుదారులు డిప్యూటీ తాసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ప్లాంటేషన్ వేయటానికి తమ పోడును ప్రత్యామ్నాయం చూపుతామని తీసుకున్నారని మూడేండ్లు వేచిచూచి న ప్రత్యామ్నాయంగా పోడు ఇవ్వలేదని వినతిలో తెలిపారు. తమ పోడు తామే సాగు చేసుకుంటుండగా సాగుదారులు, ప్రజాసంఘాల నాయకులపై ఫారెస్టు అధికారులు పిర్యాదు చేయగా దానిపై ఎలాంటి విచారణ చేయకుండా కేసు నమోదు చేసినట్లు వినతిలో తెలిపారు. పోడుదారులు పెట్టిన కేసులో ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పోడు సాగే జీవనాధారంగా జీవిస్తున్న పోడుదారు లకు న్యాయం చేయాలనికోరారు. వినతిపత్రం అందించిన వారిలో వ్యవసా యకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, తలారి దేవప్రకాశ్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు, అజ్మీర శోభన్ నాయక్, సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, పోడుదారులు కరపటి అరుణ, సీహెచ్.మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.